అన్హరులకు పోస్టింగ్..?

- మైనార్టీ గురుకులాల్లో ఇష్టారాజ్యంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అభ్యర్థులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 17: మైనార్టీ గురుకులాల్లో ఇష్టారాజ్యంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు కేటాయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులను కాదని అన్హరులకు పట్టం కడుతున్నారని అర్హులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జిల్లాలలోని మైనార్టీ గురుకులాల్లో కాగజ్ నగర్ బాలురు 1,2, ఆసిఫాబాద్ బాలికల కళాశాలలో ఖాళీగా ఉన్న పలు జూనియర్ అధ్యాపకుల పోస్ట్ కోసం ఓ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా దరఖాస్తులు స్వీకరించి వారికి డెమోలు నిర్వహించారు. కాగా కాగజ్‌నగర్ బాలుర 2లో సీజీఏ పోస్ కోసం ఐదుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకుని డెమోకు హాజరయ్యారు. వీరిని రెండో డెమో కోసం హైదరాబాద్‌కి సైతం పంపించారు. త్వరలో పోస్టింగ్ ఇస్తామని చెప్పారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆదివారం ఈ పోస్ట్‌కి సంబంధించిన ఎంపిక చేసిన వారి పేరు విశ్వసనీయ సమాచారం మేరకు ఐదు గురు అభ్యర్థులకు తెలియగా దానిలో ఈ ఐదుగురు అభ్యర్థుల పేర్లు కాకుండా వేరే అభ్యర్థి పేరు (డెమోకి రాని వారు) ఉండడాన్ని గమనించి కంగుతిన్నారు. కాగా ఈ అభ్యర్థి అదే కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించి, అతని స్థానంలో రెగ్యులర్ అభ్యర్థి రావడంతో ఇతన్ని పక్కన పెట్టారు. కాగా హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఓ వ్యక్తి అండదండలతో అడ్డదారిలో ఈ పోస్ట్ దక్కించుకోవాలని పథకం రచించారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై సోమవారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాను కలిసి ఐదుగురు అభ్యర్థులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకి న్యాయం చేయాలని వేడుకున్నారు. విద్యా శాఖలో అన్హరులకు అవకాశం కల్పించడం వల్ల విద్యార్థుల భవిషత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఐదుగురిలో అర్హులైన వారికి పోస్టింగ్ ఇప్పించాలని కోరారు.

సింగరేణికి గనులు కేటాయించాలి

శ్రీరాంపూర్, మార్చి 17 : సింగరేణికి భూగర్భ గనులు కేటాయించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (టీఎస్ యూఎస్) రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం శ్రీరాంపూర్ ఆర్కే 6 గనిపై కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం వేలంలో పాల్గొని గనులు తీసుకోవాలనే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జైపాల్ సింగ్, రీజియన్ కార్యదర్శి సమ్ము రాజయ్య, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి గుంపుల సారయ్య, జాడి చంద్రయ్య, ఏరియా కార్యదర్శి గుడిసెల శ్రీహరి, రామగుండం రీజియన్ అధ్యక్షుడు వెంగళ కనకయ్య, రీజియన్ ఉపాధ్యక్షుడు మీర్జా ఫయాజ్ బిగ్, కార్యదర్శి పోగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు గిరిజన పాఠశాల విద్యార్థులు

కోటపల్లి, మార్చి 17 : రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు కోటపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారని పాఠశాల హెచ్ఎం అశోక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పారిపెల్లి సుప్రియ అండర్ 18 విభాగం జావెలిన్ త్రోలో బంగారు పతకం, 8వ తరగతి చదువుతున్న నాయిని శ్రీనిజ 100 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు.

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

బెల్లంపల్లి, మార్చి 17 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమ్మయ్య, శంకర్, రాజేష్, శి వ, రాము, రవీందర్, రామచందర్, రామకృష్ణ, పద్మక్క, రాయలింగు, వెంకట్, అరుణ్, మల్లేశ్, భూమయ్య, వెంకటి పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ నిందితుల అరెస్ట్

మంచిర్యాల అర్బన్, మార్చి 17: ఓ వ్యక్తికి బైక్ పై లిఫ్ట్ ఇచ్చి కత్తితో బెదిరించి బంగారు గోలుసు చోరీ చేసిన కేసులో ఇద్దరి నిందుతులను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్ తెలిపారు. సోమవారం వారు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14న మంచిర్యాలకు చెందిన ప్యాగ పోషం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని లిఫ్ట్ అడగగా లిఫ్ట్ ఇచ్చి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకవెళ్లి కత్తితో బెదిరించి మెడలో ఉన్న బంగారు గొలుసును తీసుకొని పారిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తున్న ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నేరస్తుని బైక్ నంబర్‌ను గుర్తించి సోమవారం పట్టణంలోని సంజీవయ్య కాలనీకి చెందిన మొహమ్మద్ సమీర్, మొహమ్మద్ జుబీర్‌లను పట్టుకున్నట్లు, వారి వద్ద నుంచి బంగారు గొలుసు, ఒక కత్తి, బైక్‌ను స్వాధీన పరుచుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. కేసును ఛేదించిన ఎస్ఐ ముత్తె ప్రవీణ్‌కుమార్, క్రైమ్ సిబ్బంది ఉపేందర్, మహేశ్, సుబ్బారావు, లక్ష్మణ్‌ను ఏసీపీ అభినందించారు. సమావేశంలో పట్టణ సీఐ ప్రమోద్ రావు, ఎస్ఐలు ప్రవీణ్, కిరణ్, వినీత, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో కృష్ణవేణి క్రీడాకారుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్ ఈ.రవి ప్రసాద్, ప్రిన్సిపల్ ఎం రాజా రమేశ్

బెల్లంపల్లి, మార్చి 17 : మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఈ మారయ్య ఆధ్వర్యంలో ఈనెల 16న మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన డిస్ట్రిక్ లెవెల్ అథ్లెటిక్స్ 100 మీటర్స్, 400 మీటర్స్, జావలిన్ త్రో జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఈ రవిప్రసాద్, ప్రిన్సిపల్ ఎం రాజా రమేశ్ తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో నామని సహస్య, జావలిన్ త్రోలో గోల్డ్‌మెడల్, అండర్14 బాలుర విభాగంలో పీ జేస్పాల్ జావలిన్ త్రోలో సిల్వర్ మెడల్, వీ సిద్దేశ్వర్ 400 మీటర్స్‌లో బ్రాంజ్ మెడల్, అండర్-16 బాలికల విభాగంలో ఎం సింధూజ 100 మీటర్స్, జావలిన్ త్రోలో గోల్డ్‌మెడల్, ఒడ్నాల రుచిత 400 మీటర్స్‌లో గోల్డ్‌మెడల్‌ను కైవసం చేసుకున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు సల్పాల సంతోష్ యాదవ్, ఒడ్నాల మల్లేశ్ యాదవ్, ఉపాధ్యాయులు అభినందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

దండేపల్లి, మార్చి17: రాజరాజేశ్వరి పద్మశాలీ దండేపల్లి పట్టణ మహిళా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా వేముల విజయ, అధ్యక్షురాలిగా కట్ల మంగ, ఉపాధ్యక్షులుగా అయ్యేరు ఉమ, ద్యావనపల్లి గీత, ప్రధాన కార్యదర్శిగా సిరిపురం సువర్ణ, కోశాధికారిగా ఎనగందుల శారద, మహిళా సభ్యులుగా వెన్నం రత్నమాల, ఎనగందుల అనిత, వొడ్డెపల్లి శంకరవ్వ, ఎనగందలు సుష్మతో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కోటపల్లి, మార్చి 17 : వసతి గృహాల్లోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ రాఘవేంద్రరావ్ అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ రాఘవేంద్రరావ్, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎస్ఐ రాజేందర్ సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఇక్కడ డీటీ నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సందీప్ ఉన్నారు.

వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

నస్పూర్, మార్చి 17 : బెల్లంపల్లి ఎస్సీ బాయ్స్ పోస్టుమెట్రిక్ హాస్టల్ వార్డెన్ కోరుట్ల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో డీడీకి ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలిపారు. వెంటనే అతడిని సస్పెండ్ చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు ప్రవీణ్‌కుమార్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పనిముట్లు

వాంకిడి, మార్చి 17: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్లు, టైవాన్ స్ప్రేయర్లు, రొటోవేటర్లు, కల్టీవేటర్లు 50 శాతం సబ్సిడీపై మహిళా రైతులకు అందజేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి గోపికాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాంకిడి మండలంలోని అర్హులైన మహిళ రైతులు వ్యవసాయ కార్యాలయంలో ధ్రువపత్రాలు సమర్పించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

21, 22 తేదీల్లో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

మంచిర్యాల అర్బన్, మార్చి 17: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలోని క్యాజువాలిటీ మెడికల్ అధికారి పోస్టులను ఒప్పంద పద్ధతిలో భర్తీ చేసేందుకు ఈ నెల 21, 22 తేదీల్లో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎండీ సులేమాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెక్‌బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు

చెన్నూర్ టౌన్, మార్చి 17 : చెక్ బౌన్స్ కేసులో మంచిర్యాలకు చెందిన చీపురుశెట్టి దినపతికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. బొమ్మాపూర్ గ్రామానికి చెందిన సోమనపల్లి దేవేందర్ చెన్నూర్ కోర్టులో 2019 మే 9న చెక్‌బౌన్స్ కేసును వేశారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి చీపురుశెట్టి దినపతికి అండర్ సెక్షన్ 255 (2) సీఆర్‌పీసీ కింద ఆరు నెలల జైలు శిక్ష, రూ. నాలుగు లక్షల నష్టపరిహారం విధిస్తూ చెన్నూర్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కం జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి పీ రవి తీర్పునిచ్చారు.

బీసీ వెల్ఫేర్ అధికారిగా మధుకుమార్

బెల్లంపల్లి, మార్చి 17 : బెల్లంపల్లి ఏరియా బీసీ వెల్ఫేర్ లైసెన్ ఆఫీసర్‌గా సింగరేణి ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ మధు కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం గోలేటి సీఎస్పీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధుకుమార్‌ను సోమవారం దవాఖనాలోని ఆయన చాంబర్‌లో శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఇక్కడ అసోసియేషన్ సభ్యులు గట్టయ్య, విద్యాసాగర్, అలివేణి సంపత్, సమ్మయ్య, రామయ్య, సమ్మయ్య, శ్రీకాంత్, రమేశ్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

బెల్లంపల్లి, మార్చి 17 : లంబడి తండా గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు తాళ్లగురిజాల ఎస్ఐ రమేశ్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు లంబాడితండా శివారులో పోలీసులు దాడులు చేసినట్టు పేర్కొన్నారు. బూధ కలాన్ గ్రామానికి చెందిన నిధుల రమేశ్, ఎండల రమేశ్, దాడి మల్లేశ్, ఆవూనూరి గోపీ, బోయిన రవి పట్టుబడినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.3630 నగదు, ఒక ఆటో, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

ప్రజావాణికి వినతుల వెల్లువ

నస్పూర్, మార్చి 17 : నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు.

కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పిస్తున్న ప్రజలు

ఎన్నికల విధుల డబ్బులు ఇప్పించాలి

ఎంపీ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వర్తించిన డబ్బులు రాలేదని, వెంటనే డబ్బులు ఇప్పించాలని కోరుతూ 9 మంది కేతనపల్లికి చెందిన మున్సిపల్ కార్మికులు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఎన్నికలు జరిగి చాలా రోజులు అవుతున్నా తమకు డబ్బులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

దండేపల్లి మండలంలో ఇసుక అక్రమ రవాణా చేయడం వల్ల ప్రజలు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడం లేదని, కావున అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని ట్రాక్టర్ యజమానులు కలెక్టర్‌కు ఫిర్యాదు అందించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

దరఖాస్తులను క్షేత్రస్థాయిలో త్వరగా పరిష్కరించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 17:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం డేవిడ్‌తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన దుర్గం మల్లయ్య తాను పుట్టుకతో దివ్యాంగుడినని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరాడు. సమస్యలు పరిష్కరించాలని పలువురు కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములకు రక్షణ కల్పించాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఎం నాయకులతో కాలనీ వాసులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 17: పేద ప్రజల భూములకు రక్షణ కల్పించి, అర్హులైన పేదలకు పట్టాలు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చాంద్ పాషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట కాలనీ వాసులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిర్పూర్ టీ మండల కేంద్రంలోని న్యూ కాలనీ వసూలు సర్వే నంబర్ 524లో 20 ఏళ్ల క్రితం తోట రమేశ్ అనే వ్యక్తి నుంచి ఇండ్ల స్థలాలు కొనుగోలు చేశారని అందులో కొంత మంది ఇండ్లు నిర్మించుకోగా కొంత మంది పేదవారు ఇల్లు నిర్మించకుండా ఖాళీగా ఉండగా వాటిని స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలుపడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ఈమేరకు కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందించి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు రత్నం పోషన్న, జగజంపుల తిరుపతి, బండారి తిరుపతి, కాలనీ వాసులు శ్రీరంగం, అన్నపూర్ణ, నందక్క, నాగుబయి, రమేశ్, సతీశ్, సురేశ్ తదితరులున్నారు.

భూతగాదా సమస్యలపై వినతుల స్వీకరణ

తాండూర్, మార్చి 17 : తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ, మండల పరిషత్, పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన భూ తగాదాల పరిష్కార వేదికలో 12 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ దరఖాస్తులపై 15 రోజుల్లోగా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి సమస్యకు పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు.

కోటపల్లి, మార్చి 17 : తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాఘవేంద్రరావ్ కోరారు. భూసమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన వినతులను తహసీల్దార్ స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవో లక్ష్మయ్య, ఎస్ఐ రాజేందర్, ఎంపీవో అక్తర్ మోహియోద్దీన్, సిబ్బంది ఉన్నారు.

మందమర్రి రూరల్, మార్చి17: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తిమ్మాపూర్, పొన్నారం గ్రామాలకు చెందిన ఎం మల్లేశ్, సీహెచ్ రాజం భూ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో రామకృష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ మజీద్ ఖాన్, ఆర్ ఐ గణపతి తదితరులు పాల్గొన్నారు.

భీమారం, మార్చి 17 : మండల కేంద్రంలో ప్రజావాణికి స్పందన కరువైంది. ఎక్కడ సమస్యలు అక్కడే ఉండడంతో ప్రజలు ప్రజావాణి పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు అందినట్లు ఎంపీవో సతీశ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ కే శ్వేత, తహసీల్దార్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

జైపూర్, మార్చి 17: ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వనజారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొనగా ప్రజల వద్ద వివిధ సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించారు. ఇక్కడ శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐ శ్రీధర్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపురావు, వ్యవసాఖాధికారి మార్క్‌గ్లాడ్‌సన్, ఎంపీఎం రాజ్ కుమార్ తదితరులున్నారు.

ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీలకు విమర్శించే హక్కు లేదు

- టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి

విలేకర్లతో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి

శ్రీరాంపూర్, మార్చి 17: సింగరేణిలో గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అప్పుడు గుర్తింపు కార్మిక సంఘంగా ఉండి కూడా టీబీజీకేఎస్ చేసిన పోరాటాల్లో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ యూనియన్లు కలిసివచ్చి, ఇప్పుడు ప్రభుత్వాన్ని గనుల వేలంలో పాల్గొనాలని చెప్పడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో ఆయన ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్‌తో కలిసి మట్లాడారు. ద్వంద వైఖరి అవలంభించే యూనియన్లకు టీబీజీకేఎస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. తమతోపాటు ఆందోళనల్లో పాల్గొన్న ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు ఇప్పుడు యూటర్న్ తీసుకొని బొగ్గు గనుల వేలంలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని కోరుకోవడం అంటే ప్రభుత్వాలకు అమ్ముడు పోయారని ఒప్పుకున్నట్లేనని ఆరోపించారు. 2015లో పార్లమెంటులో అప్పటి బీజేపీ ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పుడు తమ ఎంపీలు కవిత, బాల్క సుమన్, వినోద్‌కుమార్ వ్యతిరేకించారని చెప్పారు. రాజ్యసభలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు ఈ యాక్ట్‌ను వ్యతిరేకిస్తూ సెలెక్షన్ కమిటీకి పంపించి అందులో చర్చ జరగాల్సిందిగా డిమాండ్ చేశారన్నారు. కానీ సంఖ్యాబలం ఎక్కువ ఉన్నందువలన బీజేపీ ప్రభుత్వం మూజువాని ఓటుతో ఈ బిల్లును ఆమోదించుకున్నారని పేర్కొన్నారు. అప్పటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా ఈ బిల్లుకు వ్యతిరేకంగా అప్పటి ప్రధానమంత్రి మోదీకి లేఖ కూడా రాసిన సందర్భాలను మరిచిపోయారని చెప్పారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ శంకుస్థాపనకు వచ్చినటువంటి అప్పటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్, వామపక్షాలు వాటి అనుబంధ కార్మిక సంఘాలు, విప్లవ కార్మిక సంఘాలు నిరసన తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. వాస్తవాలు గ్రహించకుండా బీఆర్ఎస్, టీబీజీకేఎస్ మీద విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. సింగరేణి అన్వేషించినటువంటి బొగ్గు బ్లాక్ లను సింగరేణికి అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేసి కలిసివచ్చే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పూర్తి పోరాట కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బండి రమేశ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేశ్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 17: ప్రజావాణిలో అందిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలకు ఫోన్‌చేసి సమస్యను పరిష్కరించాలని పలు సూచనలు చేశారు. ఫిర్యాదు దారులు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని ఎలాంటి సమస్యనైనా చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులున్నారు.

వరికి బోనస్ అందించాలని తహసీల్దార్‌కు వినతి

డీటీకి వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

దండేపల్లి, మార్చి17: ఖరీఫ్‌లో పండించిన సన్న రకం వరి ధాన్యానికి సంబంధించిన బోనస్‌ను అందించాలని కోరుతూ కన్నేపల్లి గ్రామ అఖిలపక్ష రైతు సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ విజయకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించామని, నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు బోనస్ డబ్బులు చేతికందడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి రావాల్సిన బోనస్ డబ్బులు అందించాలని ఆయన కోరారు. రైతు భరోసా కూడా అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో కన్నేపల్లి గ్రామ అఖిలపక్ష రైతు సమితి సభ్యులు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఆశ కార్యకర్తల నిరసన

బెల్లంపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

బెల్లంపల్లి/నెన్నెల, మార్చి 17 : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని తహసీల